# LIBRARY - BOOK FAIR (2021 - 2022)



## సామాజిక మాధ్యమం అబద్ధాల ప్రపంచంగా తయారైంది

### మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

సిటీబ్యూరో, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : సోషల్ మీడియా ఇటీవల అబద్ధాల ప్రపంచంగా తయారైందని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పేర్కొన్నారు. తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో జరుగుతున్న పుస్తక ప్రదర్శనలో మంగళవారం పుస్తక ప్రదర్శన అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్ అధ్యక్షతన 'సామాజిక మాధ్యమాల ఉధృతి అధ్యయన ఆవశ్యకత' అనే అంశంపై చర్చా వేదికలో పలువురు ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ సోషల్ మీడియా చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. ఫేక్ అంశాలను పక్కన పెట్టాల్సిందేనని కోరారు. అనంతరం టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ సోషల్ మీడియాలో మంచి కంటే చెడే ఎక్కువ వైరలవుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాలను పక్కన పెట్టి ప్రతి రోజు ఒక గంట పాటు పుస్తక పఠనం చేయాలని ఆయన సూచించారు. అసత్య ప్రచారాలు పార్లమెంటు నుంచి సాధారణ ప్రజలను కూడా ప్రభావితం చేస్తుందని వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, బుక్ ఫెయిర్ ప్రధాన కార్యదర్శి కోయ చంద్రమోహన్, సిటీ కాలేజీ ఉపాధ్యాయురాలు నీరజ, కోయి కోటేశ్వర్‌రావు, ఎండీ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పర్యావరణ సాహితీ సదస్సు



హైదరాబాద్ బుక్ ఫెయిర్, తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ప్రభుత్వ సిటీకళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 22వ తేదీ బుధవారం సాయంత్రం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో చిందు ఎల్లమ్మ వేదికపై పర్యావరణ సాహిత్య సదస్సుజరుగుతుంది.తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అధ్యక్షతవహిస్తారు.రాజ్యసభసభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. శాసనమండలి సభ్యుడు, ప్రజాకవి గోరటివెంకన్న విశిష్ట అతిథిగా పాల్గొంటారు.

సిఎం ప్రత్యేకాధికారి దేశపతి శ్రీనివాస్, ప్రభుత్వ సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి బాలభాస్కర్,దక్కన్ ల్యాండ్ పత్రిక సంపాదకులు ఎం.వేదకుమార్‌లు ఆత్మీయ అతిథులుగా, ప్రధాన వక్తగా ఖమ్మం ప్రభుత్వ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ సీతారామ్ హాజరవుతారు. ఈ కార్యక్రమం సమన్వయకులుగా సహాయ ఆచార్యులు డాక్టర్ కోయ కోటేశ్వరరావు,డాక్టర్ జె.నీరజ వ్యవహరిస్తారు. నిర్వహణ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ కార్యదర్శి కోయ చంద్రమోహన్.

ABN ఆంధ్రజ్యోతి

8 | హైదరాబాద్ ● బుధవారం 22 డిసెంబర్ 2021 | ఆంధ్రజ్యోతి

## పుస్తకం అమ్మ చేతి భోజనం వంటిది: శ్రీధర్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు21 (ఆంధ్రజ్యోతి): మానవజాతి సంస్కృతి, విజ్ఞానంతో తరతరాలుగా పెనవేసుకున్న ఆధారం, అది పుస్తకమని తెలంగాణ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు అయాచితం శ్రీధర్ అన్నారు. సామాజిక మాధ్యమాల్లోని సమాచారం హోటల్ భోజనం లాంటిదైతే, పుస్తకం అమ్మ భోజనం వంటిదని అభివర్ణించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ప్రభుత్వ సిటీకళాశాల గ్రంథాలయ విభాగం సంయుక్తంగా మంగళవారం బుక్ ఫెయిర్‌లోని చిందు ఎల్లమ్మ వేదికపై 'సామాజిక మాధ్యమాల ఉధృతి-అధ్యయన ఆవశ్యకత' అంశంపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, సమాచారం కోసం పరిశోధకులు పుస్తకాన్ని ఆశ్రయించాల్సిందే అన్నారు. 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ డిజిటల్ మాధ్యమాలతో బ్రిటీష్ లైబ్రరీ వంటి పెద్ద గ్రంథాలయాల సమాచారం సైతం అరచేతిలోకి వచ్చిందన్నారు. పుస్తకం చదివే అలవాటును కాపాడుకోవాలన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీచైర్మన్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ పుస్తక ప్రదర్శనను సామాజిక మాధ్యమాల ద్వారా జనబాహుళ్యంలోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ సోషల్ మీడియా పొలిటికల్ మీడియాగా మారిందని ఆక్షేపించారు.



మాట్లాడుతున్న ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్

తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ సభాధ్యక్షత వహించగా, సిటీకాలేజీ అధ్యాపకులు కోయి కోటేశ్వరరావు, నీరజ, చేగొని రవికుమార్ పాల్గొన్నారు.

Date : 22/12/2021 EditionName : Hyderabad PageNo : 8

## ఆకువచ్చిన అక్షరం విద్యార్థి కవి సమ్మేళనం

హైదరాబాద్ బుక్‌ఫెయిర్,తెలంగాణభాషా సాంస్కృతిక శాఖ,ప్రభుత్వ సిటీ కాలేజీ తెలుగు విభాగం ఆధ్వర్యంలో 22వ తేదీన హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఆకు పచ్చని అక్షరం పేరిట విద్యార్థి కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. సిటీకాలేజీ ప్రిన్సిపాల్ డా.పి బాలభాస్కర్ అధ్యక్షత వహిస్తారు. ప్రముఖ కవి డా.యాకూబ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఆత్మీయ అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత మెర్సీ మార్గరెట్,హాజరవుతారు. తెలుగు శాఖ అధ్యక్షులు అవధానం సుజాత, సహాయ ఆచార్యులు డా.కోటేశ్వరరావు, డా.జె నీరజ సమన్వయకులుగా వ్యవహరిస్తారు.

ఆంధ్రప్రభ Wed, 22 Decembe
https://epaper.